సంపుటి :02 సంచిక :176 పేజీలు :07

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 04, సెప్టెంబర్ 2025



## యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- ఆలయంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జీఎస్సార్

02

## 2,100 మంది బందోబస్తు

- ట్రై సిటీలో 1,600 మంది విధులు
- మూడు జోన్లలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు
- పర్యవేక్షణకు సీసీ, డ్రోన్ కెమెరాలు
- శోభయాత్రలో డీజేలు, బాణసంచా కాల్చటం నిషేధం
- గణేష్ నిమజ్జనంపై వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్



04

## ఆగని ఇసుక అక్రమ రవాణా

టేకుమట్లలో జోరుగా దందా!

ప్రభుత్వ ఆదాయానికి గండి

03



## మున్సిపాలిటీలో షాడో హవా!

అన్నీ తానై వ్యవహరిస్తున్న వైనం

పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఒక 'షాడో' తన హవా కొనసాగిస్తుండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సదరు షాడో ఇక్కడ అన్నీ తానై వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది. ఎటువంటి బాధ్యత లేకపోయినా, మున్సిపాలిటీ పనులన్నీ అతని పర్యవేక్షణలోనే జరుగుతున్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సాగుతోంది. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేసి, తనకు అనుకూలమైన వారికే పనులు చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- అక్షరదర్బార్, పరకాల

05






వరంగల్ కమిషనరేట్ పరిధిలోని చిలకలగుట్టలో ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 7.6 క్వింటాళ్ల గంజాయి పట్టుబడింది. పట్టుబడిన సరుకు విలువ అచ్చంగా రూ.3.8 కోట్లు. పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వెనుక ఉన్న వ్యక్తి ఒడిశాకు చెందిన వాడని, అతని ఆదేశాల మేరకు వీరు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

ఒడిశా నుంచి వరంగల్ కు బైక్ పై గంజాయి తరలిస్తున్న యువకుడు, బాలుడిని ఇటీవల వరంగల్ నార్కోటిక్ విభాగం పోలీసులు పట్టుకున్నారు. వీరు కూడా ఒడిశాలోని మల్కాన్గిరి అటవీప్రాంతంలో గంజాయి సేకరించినట్లు బయటపడింది. వీరి నుంచి పోలీసులు 50 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ఒడిశా నుంచి రైలులో వరంగల్ కు గంజాయి తరలిస్తూ ఓ వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి పోలీసులు 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.15 లక్షల వరకు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

..ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ గంజాయి పట్టుబడినా వాటి మూలాలు ఒడిశాలోనే తేలుతున్నాయి. అక్కడ స్మగ్లర్స్ పండించిన గంజాయిని తక్కువ రేటుకు కొని.. రైలు, రోడ్డు మార్గాల ద్వారా ఇక్కడికి తరలిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. 'అలా దొరికింది.. గోరంతే! దొరకనిది.. కొండంత!' అనే విమర్శలు ఉన్నాయి. పోలీసులు మరింత దృష్టి సారించి గంజాయి స్మగ్లర్స్, విక్రేతల పనిపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

03

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుసగా కేసులు
- తాజాగా చిలకలగుట్టలో 7.6 క్వింటాళ్ల మాల్ పట్టివేత
- నిందితులు కొనుగోలు చేసిన సరుకంతా ఒడిశాలో సేకరించిందే..
- అక్కడ తక్కువ ధరకు కొని.. ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయం
- రవాణా, విక్రయాలపై తెలంగాణ నార్కోటిక్, ఈగల్ విభాగాల ఉక్కుపాదం

# ఒడిశా నుంచే గంజాయి

## యువతే విక్రేతల టార్గెట్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ గంజాయి పట్టుబడినా, వాటి మూలాలు ఒడిశాలోనే బయటపడున్నాయి. అంతర్ జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తులు ఒడిశాలో తక్కువ రేటుకు గంజాయి సేకరించి, ఇక్కడ ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. ఇక్కడ యువతను టార్గెట్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట వ్యాప్తంగా చూస్తే గత నెల 25నాటికి ఈ ఏడాదిలో నార్కోటిక్ పోలీసులు 880 కేసుల్లో 1,625 మందిని అరెస్టు చేశారు. 462 వాహనాలను సీజ్ చేశారు. నిందితుల నుంచి 3,681 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 66.22 కిలోల గంజాయి చాక్లెట్లు, 43.66 గ్రాముల కోకైన్, 104.3 గ్రాముల హషీష్ అయిల్, 9.61 కిలోల ఆల్ప్రాజోలాన్ని పట్టుకున్నారు. కేవలం జూన్ నుంచి ఆగస్టు మధ్యలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుల్లో ఎక్కువ మందికి ఒడిశాకు చెందిన వ్యక్తులతోనే లింక్లు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## గారెపల్లిలో జోర్దార్ హోల్ మీ పేకాట..!

- ఓ ప్రముఖ వ్యక్తి పెంట్ హౌస్ పై బాజాప్త పేకాట
- లక్షల్లో జరుగుతున్న పేకాట జూదం
- డీఎస్పీ కార్యాలయానికి కూతవేటులోనే పేకాట తతంగం
- అంతా మామూలేనన్నట్లుగా సాగుతున్న వైనం

05



## యాదగిరి నృసింహుడికి రూ.4 కోట్ల ఇల్లు విరాళం

05

## లారీ నడుపుతుండగా ఆగిన గుండె

క్యాబిన్‌లోనే కుప్పకూలి మృతి

05



# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి



## గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

అక్షర దర్బార్, వెంకటాపురం: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లంబాడీలకు ఎస్టీ హోదా కల్పన చట్టబద్ధంగా జరగలేదని, పార్లమెంట్ లేదా కమిషన్ నివేదికలో కూడా ప్రస్తావనలేదని తెలిపారు. 1976లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రక్రియ తప్పుగా జరిగిందని, ఆ తరువాత లంబాడీల వలసలతో ఆదివాసీ జనాభా క్రమంగా తగ్గిపోగా, లంబాడీల సంఖ్య విపరీతంగా పెరిగిందని ప్రతాప్ పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ల కోసం ఇతర రాష్ట్రాల లంబాడీలు ఆంధ్రప్రదేశ్‌లోకి చొరబడి వచ్చారని ఆరోపించారు. మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చట్టపరంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. "దొడ్డిదారి దొంగల తాటాకు మేమెవరూ భయపడము, లంబాడా ఉద్యోగులను ప్రభుత్వ విభాగాల నుండి కూడా తొలగించే వరకు పోరాటం కొనసాగుతుంది" అని ప్రతాప్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జీఎస్సార్
- ఆలయంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూ
- ఆలయ పున:ప్రారంభోత్సవానికి సీఎంను ఆహ్వానిస్తానన్న వెల్లడి



అక్షరదర్బార్, రేగొండ: కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు న్నారు. గురువారం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు, రేగొండ తహశీల్దార్, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమండపం, ఆర్చి తదితర పనులపై సమీక్ష జరిపారు. మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సత్యనారాయణరావు తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్ధ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం నుంచి కొడవటంచ వరకు నిర్మాణంలో ఉన్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యమే లక్ష్యం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



అక్షర దర్బార్, నర్సంపేట: ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదరికానికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. గురువారం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో కొత్త సిటీ స్కాన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు సిటీ స్కాన్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం అందిస్తోందని, ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి సేవలు అందించాలని, నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్ మోహన్ దాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కిషన్, వైద్యులు, సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# 'ఆశాలకు రూ.18వేల ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలి'

అక్షర దర్బార్, శాయంపేట: ఆశా వర్కర్లకు ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు నెలకు రూ.18,000 ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి, ఆశా యూనియన్ గౌరవ అధ్యక్షులు రాగుల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం శాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మామిడి రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశాలపై అనవసరమైన పనుల భారం మోపకూడదని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఏఎన్సీ టార్గెట్లను రద్దు చేయాలని రమేష్ కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పారితోషకాన్ని రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శాయంపేట పీహెచ్‌సీ పరిధిలోని 37 మంది ఆశాలు రాగుల రమేష్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి కవిత, కోగిలి సృజన, పెంబర్తి నీల, అంకేశ్వరపు రజిత, కోగిలి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క రూపాయి కమీషన్ లేకుండా సంక్షేమ పథకాలు

## : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, టేకుమట్ల: మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు కలగడం వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం హర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు దేశానికే ఆదర్శమని పేర్కొంటూ, లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మాచర్ల సంధ్య–రాజేష్, మౌనిక–శ్రీధర్, కొలుగూరి ప్రియాంక–సునీల్ ఇళ్లను ప్రత్యేకంగా సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పిస్తూ, "లక్ష కోట్లకు పైగా దోచుకున్నవారు ఈరోజు మా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తారా? సిగ్గు ఉండాలి" అని ప్రశ్నించారు. అలాగే యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. "యూరియా ఇచ్చేది మీరు, పంచేది మీరు, బద్నాం అయ్యేది మేము. రైతుల సమస్యలను కేంద్రం నాటకాలుగా మార్చుకుంటోంది" అని మండిపడ్డారు.

# మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా

## –కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట: రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ధర్నా చేపట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆరోపించారు. గతంలో "వరి వేస్తే.. ఉరే" అన్న బీఆర్ఎస్ నేతలు నేడు రైతు సమస్యలపై మాట్లాడటం సిగ్గుచేటు అని విమర్శించారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ కారణాలు, నానో యూరియా వాడకం వల్ల కొంత కొరత ఉన్నా, రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత సీజన్‌లో మండలానికి 1,000 టన్నుల యూరియా పంపిణీ చేయగా, ఈ సీజన్‌లో ఇప్పటికే 1,300 టన్నులు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి, మారేపల్లి రవీందర్, చిందం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్ పాల్గొన్నారు.



# ఒకే బెడ్ పై ఇద్దరు రోగులు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల ఇబ్బందులు

## వసతులు కల్పించాలని వేడుకోలు



అక్షర దర్బార్, పరకాల: పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల దుస్థితి తీవ్రంగా ఉందని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించి ఆయన మాట్లాడారు. వైరల్ ఫీవర్లతో బాధపడుతున్న రోగులను ఒకే బెడ్‌పై ఇద్దరు–ముగ్గురిని ఉంచి చికిత్స అందించడం బాధాకరమని అన్నారు. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

## చేతగాకపోతే దిగిపోవాలని బీఆర్ఎస్ నేతల నినాదాలు




అక్షర దర్బార్, టేకుమట్ల: రైతులకు యూరియా అందించలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కుట్రపూరిత ధోరణితో కేసీఆర్‌పై కాళేశ్వరం అవినీతి ఆరోపణలు మోపి సిబిఐ విచారణకు ఆదేశించిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతు బాంధవుడైన కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజ వేసిందని గుర్తుచేశారు. తరువాత బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సట్ల రవి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ షాపులో ఏడీఏ తనిఖీ



అక్షర దర్బార్, పరకాల: పరకాల నూతన ఏడీఏ జగదీశ్వర్ రెడ్డి పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపును గురువారం తనిఖీ చేశారు. యూరియా కొరత దృష్ట్యా రైతులకు ఆధార్ కార్డు అనుసంధానం ద్వారా ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని ఆయన సూచించారు. వ్యాపారులు స్టాక్ బోర్డులో ఎరువుల నిల్వ, ధర వివరాలు ప్రదర్శించడంతో పాటు రిజిస్టర్లు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.



# ఒడిశా నుంచే గంజాయి



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని చిలకలగుట్టలో ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 7.6 క్వింటాళ్ల గంజాయి పట్టుబడింది. పట్టుబడిన సరుకు విలువ అచ్చంగా రూ.3.8 కోట్లు. పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వెనుక ఉన్న వ్యక్తి ఒడిశాకు చెందిన వాడని, అతని ఆదేశాల మేరకు వీరు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

ఒడిశా నుంచి వరంగల్ కు బైక్ పై గంజాయి తరలిస్తున్న యువకుడు, బాలుడిని ఇటీవల వరంగల్ నార్కోటిక్ విభాగం పోలీసులు పట్టుకున్నారు. వీరు కూడా ఒడిశాలోని మల్కాన్గిరి అటవీప్రాంతంలో గంజాయి సేకరించినట్లు బయటపడింది. వీరి నుంచి పోలీసులు 50 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ఒడిశా నుంచి రైలులో వరంగల్ కు గంజాయి తరలిస్తూ ఓ వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి పోలీసులు 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.15 లక్షల వరకు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ గంజాయి పట్టుబడినా వాటి మూలాలు ఒడిశాలోనే తేలుతున్నాయి. అక్కడ స్మగ్లర్స్ పండించిన గంజాయిని తక్కువ రేటుకు కొని.. రైలు, రోడ్డు మార్గాల ద్వారా ఇక్కడికి తరలిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. 'అలా దొరికింది.. గోరంతే! దొరకనిది.. కొండంత!' అనే విమర్శలు ఉన్నాయి. పోలీసులు మరింత దృష్టి సారించి గంజాయి స్మగ్లర్స్, విక్రేతల పనిపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- యువతే విక్రేతల టార్గెట్
- ఉమ్మడి జిల్లాలో వరుసగా కేసులు
- తాజాగా చిలకలగుట్టలో 7.6 క్వింటాళ్ల మాల్ పట్టివేత
- నిందితులు కొనుగోలు చేసిన సరుకంతా ఒడిశాలో సేకరించిందే..
- అక్కడ తక్కువ ధరకు కొని.. ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయం
- రవాణా, విక్రయాలపై తెలంగాణ నార్కోటిక్, ఈగల్ విభాగాల ఉక్కుపాదం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ గంజాయి పట్టుబడినా, వాటి మూలాలు ఒడిశాలోనే బయటపడుతున్నాయి. అంతర్ జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తులు ఒడిశాలో తక్కువ రేటుకు గంజాయి సేకరించి, ఇక్కడ ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. ఇక్కడ యువతను టార్గెట్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే గత నెల 25నాటికి ఈ ఏడాదిలో నార్కోటిక్ పోలీసులు 880 కేసుల్లో 1,625 మందిని అరెస్టు చేశారు. 462 వాహనాలను సీజ్ చేశారు. నిందితుల నుంచి 3,681 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 66.22 కిలోల గంజాయి చాక్లెట్లు, 43.66 గ్రాముల కొకైన్, 104.3 గ్రాముల హషీష్ అయిల్, 9.61 కిలోల ఆల్ప్రజో లాన్ని పట్టుకున్నారు. కేవలం జూన్ నుంచి ఆగస్టు మధ్యలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుల్లో ఎక్కువ మందికి ఒడిశాకు చెందిన వ్యక్తులతోనే లింక్లు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

### - ఒడిశాలో అసలేం జరుగుతోంది?

ఎత్తైన కొండలు, దట్టమైన అడవులతో నిండి ఉంటుంది ఒడిశాలోని మల్కాన్గిరి జిల్లా. ఒకప్పుడు మావోయిస్టుల ప్రాబల్యానికి ఈ జిల్లా ప్రసిద్ధి. కానీ ఇప్పుడా ప్రాంతం గంజాయి దందాకు కేంద్రంగా మారింది. కొందరు అక్రమార్కులు వేల ఎకరాల్లో గంజాయి సాగు చేస్తారు. ఇక్కడ పండించిన గంజాయి దేశ నలుమూలలకూ వెళ్తుందంటే ఆశ్చర్యమేమీ లేదు. గుడెం, చిత్రకొండ, మాథిలి, కలిమెల ప్రాంతాలు దందాకు ఫేమస్. అది గిరిజన ప్రాబల్య ప్రాంతం. ఇక్కడ నివసించే గిరిజనులు చాలా పేదవారు. వారికి ఆదాయ వనరులు చాలా తక్కువ. దీనిని ఆసరాగా తీసుకుని గంజాయి మాఫియా, గిరిజనులను గంజాయి సాగుకు ప్రోత్సహిస్తుంది. వారికి ఆర్థికపరమైన ప్రలోభాలు కల్పించి, తమ పనులకు వాడుకుంటుంది. పోలీసులు, ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారుల మధ్య సమన్వయం లోపం గంజాయి మాఫియాకు అవకాశంగా మారింది. అప్పుడప్పుడు చేసే దాడులు మినహా మాఫియాపై తీసుకున్నచర్యలు చాలా తక్కువ. అక్కడ పండిన గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు రవాణా అవుతున్నట్లే, ఉమ్మడి వరంగల్ జిల్లాకూ రవాణా అవుతున్నది. స్మగ్లర్లు ఒక వ్యవస్థీకృత వ్యవస్థను నడుపుతున్నారు. పండించిన గంజాయిని వారు మొదట ఎండబెడతారు. చిన్న చిన్న ప్యాకెట్లుగా, లేదా పెద్ద బస్తాలుగా ప్యాక్ చేస్తారు. చెక్ పోస్టుల గుండా ట్రక్కులు, వ్యాన్ లు, బస్సులు, లేదా ప్రైవేట్ కార్లలో గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తారు. పండ్లు, కూరగాయలు, లేదా ఇతర నిత్యావసర వస్తువుల అట్టల క్రింద గంజాయిని దాచి రవాణా చేస్తారు. బలిమెల రిజర్వాయర్, చిత్రకొండ రిజర్వాయర్ గుండా మోటార్ బోట్లలో అక్రమంగా రవాణా చేస్తారు.

### - చర్యలు తీసుకోవాల్సిందే..

ఉమ్మడి జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించాలి. చెక్పోస్టులు, సరిహద్దులు, బస్టాండులు, రైల్వేస్టేషన్ల వద్ద నిఘా పెంచాలి. జల మార్గాలపై కూడా నిఘా పెంచాల్సిన అవసరం ఉంది. పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం తనిఖీలు నిర్వహించాలి. అలాగే మాదక ద్రవ్యాల నియంత్రణ, కట్టడికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ బృందం కూడా విక్రేతలపై ఉక్కుపాదం మోపుతున్నది. బృందం ఇటీవల చేసిన దాడుల్లో పెద్ద మొత్తంలో మత్తుపదార్థాలను సీజ్ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని 1908కి కాల్ చేసి తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తున్నది.



# నానో యూరియాపై రైతులకు అవగాహన

అక్షర దర్బార్, నర్సంపేట: రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. గురజాల గ్రామంలో గురువారం నిర్వహించిన డ్రోన్ పిచికారీ ప్రదర్శనలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని సమృద్ధిగా అందుతోందని, రైతుల ఖర్చు, శ్రమ తగ్గుతుందని తెలిపారు. సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా ప్రభావం మెరుగ్గా ఉంటుందని వివరించారు. డ్రోన్ల ద్వారా పిచికారీ చేయడం వల్ల తక్కువ నీటితో, తక్కువ సమయంలో విస్తృత స్థాయిలో ప్రయోజనం పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, పాల్వాయి శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆగని ఇసుక అక్రమ రవాణా

### - ప్రభుత్వ ఆదాయానికి గండి



అక్షరదర్బార్, టేకుమట్ల: మండల పరిసరాల్లో ఇసుక రవాణా రోజు రోజుకూ నియంత్రణ తప్పుతోంది. అధికారికంగా పర్మిషన్లు ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో మాత్రం అనధికారిక రవాణానే ఎక్కువగా సాగుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ తరలింపులు జరుగుతోంది. ప్రభుత్వం కఠినంగా నిషేధాన్ని విధించినా, ఆచరణలో అమలవుతున్నట్లు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు కొన్నిసార్లు తనిఖీలు నిర్వహించినప్పటికీ, వాటి ప్రభావం ఎక్కువకాలం నిలవడం లేదని చెబుతున్నారు. ఆరు దాటినా, రాత్రిళ్లు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలించడం సాధారణం కావటంతో ఇసుక అక్రమ దందా బహిరంగ రహస్యంగా మారింది. ఈ పరిస్థితి కొనసాగితే పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా, ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక దందాను అరికట్టే దిశగా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# గణపతి మండపాల్లో మహాన్నదానాలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న–స్వప్న శ్రీ దంపతులు, ఎర్ర కృష్ణమూర్తి–నాగ రాణి దంపతులు, ఎర్ర సత్యనారాయణ–ఆశ్రిత, సుధన్ రఘువీర్–నీరజ దంపతులు, సూర్యదేవర శ్రవణ్–హైమావతి దంపతులు భక్తిపూర్వకంగా పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ రవీందర్, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, కోశాధికారి సతీష్, భుజాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్ర సుధీర్ కుమార్ పాల్గొన్నారు.



## మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో..

అక్షర దర్బార్, పరకాల: పరకాల పద్మశాలి వాడ పోచమ్మ గుడి వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య గణనాథుడి దర్శనం చేసి ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ పొరండ్ల సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాప్రసాదంలో ఓబీసీ చైర్మన్ ఆలేటి రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, హన్మకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఇతర నేతలు, మార్కండేయ యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## శాయంపేటలో..

అక్షర దర్బార్ శాయంపేట :  శాయంపేట మండలం కేంద్రంలోని తెలుగువీదిలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మామిడి మారుతి పద్మ దంపతులు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు,వార్డు ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐదు నెలలుగా నో కమీషన్ !

## - రేషన్ డీలర్ల ఆర్థిక ఇబ్బందులు

అక్షరదర్బార్, మరిపెడ: రేషన్ డీలర్లు తమ కమీషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఐదు నెలలుగా వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి చెల్లింపులు అందలేదు. దీనివల్ల రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చెల్లించే ఈ కమీషన్ ఇప్పుడు నిలిచిపోయింది. దీంతో అద్దెలు, కూలీల జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించలేక డీలర్లు అప్పుల పాలవుతున్నారు. ఈ పరిస్థితి డీలర్ల కుటుంబాలను ఆకలికి గురిచేస్తోంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చకపోవడంతో వారిలో నిరాశ నెలకొంది. కమిషన్ ను పెంచుతామని, గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న కమీషన్ కూడా ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే సేవలు నిలిపివేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని డీలర్లు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

### రేపు రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులు బంద్

అక్షర దర్బార్, పరకాల: ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం, కమీషన్ పెంపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని పరకాల మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు చందుపట్ల రాజేందర్ రెడ్డి విమర్శించారు. 21 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. మండలంలోని అన్ని రేషన్ డీలర్లు బంద్ పాటించాలని కోరారు.



# 2,100 మంది బందోబస్తు

- ట్రై సిటీలో 1,600 మంది విధులు
- మూడు జోన్లలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు
- పర్యవేక్షణకు సీసీ, డ్రోన్ కెమెరాలు
- శోభయాత్రలో డీజేలు, బాణాసంచా కాల్చటం నిషేధం
- గణేష్ నిమజ్జనంపై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ల పరిధిలో జరిగే గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్రను పురస్కరించుకొని పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ల పరిధిలో నలుగురు డీసీపీలు, ఇద్దరు అదనపు డీసీపీలు, 15 మంది ఏసీపీలు, 53 మంది ఇన్స్పెక్టర్లు, 70 మంది ఎస్ఐలతో పాటు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డ్స్ తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇందులో ప్రత్యేకించి ట్రై సిటి పరిదిలో మొత్తం 1600 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, శోభయాత్రతో పాటు నిమజ్జనోత్సవం సజావుగా కొనసాగేందుకు పెద్ద సంఖ్యలో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా కార్యక్రమ నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని సీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రేపటి నుంచి ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్లతో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

### శోభయాత్రలో పాటించాల్సిన సూచనలు

శోభయాత్ర నిర్వహించే నిర్వహకులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని, నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉయోగించాలని, డీజేలు పూర్తిగా నిషేధమని, వాహనాలను ట్రాఫిక్  కు అంతరాయం కలగకుండా నడపాలని, వాహనాలను ప్రార్థన మందిరాల వద్ద నిలపరాదని, శోభయాత్ర వేళ బాణసంచా కాల్చడం నిషేధమని, శోభయాత్ర కొనసాగే మార్గంలో విద్యుత్తు తీగలను గమనిస్తూ యాత్ర కొనసాగాలని అన్నారు. ముఖ్యంగా నిమజ్జనం ప్రాంతానికి చిన్నపిల్లలను తీసుక వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని, ఎటువంటి రూమర్స్ ( పుకార్ల) ను నమ్మరాదని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పని, వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 100 డయల్ డయల్ చేయాలని. పోలీసులు సూచించిన నిబంధనలు పాటిస్తూ శోభయాత్ర, నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని సీపీ పిలుపునిచ్చారు.

# ఘనంగా టీచర్స్ డే

అక్షర దర్బార్, శాయంపేట: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోని సి.యస్.ఐ బి.జె.యం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చేరియన్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గురువులను గౌరవించుకోవడం, వారి బోధనలను అనుసరించడం ప్రతి విద్యార్థి కర్తవ్యం అని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, బిజయ్, సామెల్, ప్రవళిక, శైలజ, ఉమ, శృతి, జెస్విన్, లిబి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరకాలలో..



అక్షర దర్బార్, పరకాల: పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్, సీనియర్ అధ్యాపకులు మహిపాల్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ కృష్ణ మోహన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గోదాం చుట్టూ సీసీ రోడ్డు వేయాలి

అక్షర దర్బార్, పరకాల: పరకాల వ్యవసాయ మార్కెట్లో 5000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సీసీ రోడ్డు లేకపోవడంతో హమాలీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిడిఎస్ బియ్యం లారీలు బురదలో ఇరుక్కుపోతున్నాయని, ఎన్నిసార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని వారు మండిపడ్డారు. తక్షణమే సీసీ రోడ్డు వేయాలని, లేకపోతే ధర్నాకు దిగుతామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసరి అశోక్, హమాలి యూనియన్ నాయకులు కోగిల శంకర్, డబ్బా రాజయ్య, బోట్ల భద్రయ్య, కె.ఐలయ్య, కె.యాదగిరి, మోరే రవి తదితరులు హెచ్చరించారు.

## సఖి సెంటర్ నుంచి బాలిక అదృశ్యం!

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ నుంచి ఓ బాలిక అదృశ్యమైనట్లు తెలిసింది. ములుగు సఖి కేంద్రంలో ఉంటున్న సదరు బాలిక మంగళవారం నుంచి కనపడటం లేదని సమాచారం. తెలియగానే అధికారులు అదృశ్యమైన బాలిక ఆచూకీ కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. సఖి సెంటర్ లోని బాలిక అదృశ్యం కావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఓ స్వచ్ఛంద సంస్థ ఈ సఖి కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ములుగు సఖి కేంద్రం నుంచి బాలిక అదృశ్యమైనట్లు అధికారులు ప్రకటించలేదు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ..



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కానుగుల లింగయ్య, చల్లగరిగ వాస్తవ్యులు స్వాతంత్ర సమరయోధుడు మేరుగు భావన రుషి, ఒరుగంటి రవి ఇటీవల మరణించగా గురువారం వారి ఇంట్లకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వారి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



వచ్చిన దర్బార్ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యార్థులు నేర్పుతున్న ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించి మెమొంటోలతో అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మొర్తాల రామరాజు, ఉపాధ్యాయులు బొనగాని రవీందర్, శ్రీనివాస్ రాజు అనిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పరకాల మున్సిపాలిటీలో షాడో హవా!

### - అన్నీ తానై వ్యవహరిస్తున్న వైనం



అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఒక 'షాడో' తన హవా కొనసాగిస్తుండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సదరు షాడో ఇక్కడ అన్నీ తానై వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది. ఎటువంటి బాధ్యత లేకపోయినా, మున్సిపాలిటీ పనులన్నీ అతని పర్యవేక్షణలోనే జరుగుతున్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సాగుతోంది. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేసి, తనకు అనుకూలమైన వారికే పనులు చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### - గతంలోనే వివాదం

రికార్డ్ అసిస్టెంట్‌గా చేరి కేవలం కొద్ది కాలంలోనే ఆర్ఐ, రెండో వార్డు ఆఫీసర్‌గా ఎదిగిన ఇతను, అప్పట్లోనే పలు విమర్శలు ఎదుర్కొన్నారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే దళిత కార్మికులను అవమానించాడనే ఆరోపణలు విస్తృత చర్చకు దారితీశాయి. అలాగే గత జూలై 28న రెండో వార్డులో సక్రమంగా పనులు జరగలేదని ఒక యువకుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, తదుపరి రోజు జిల్లా కలెక్టర్ వార్డు పర్యటించడానికి రాగానే తనకు వేరే వార్డును చూపించడం వల్ల ఆఫీసర్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని స్థానికులు ప్రస్తావిస్తున్నారు.

### - పదోన్నతుల వెనక అంతర్యమేమిటి..?

కొత్తగా మున్సిపల్ కమిషనర్ సుష్మ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఒకేసారి రెండు పదవులు చేపట్టలేరని చెబుతూ అతడిని వార్డు ఆఫీసర్ బాధ్యతల నుంచి తొలగించి, మున్సిపల్ కార్యాలయానికి పరిమితం చేశారు. అయితే ఆ తర్వాత అతడి అసలు పదవి ఏమిటన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

### - సిబ్బందికి అన్యాయం

గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సిబ్బందిని మున్సిపల్ కార్యాలయంలో పనులకు ఉంచగా, వారిని దళితులనే కారణంతో పారిశుద్ధ్య విభాగానికి బలవంతంగా మార్చడం పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ మార్పు వల్ల బాధితులు నిశ్శబ్దంగా వేదన అనుభవిస్తున్నారని మున్సిపల్ సిబ్బంది చెబుతున్నారు.

### - పాత సిబ్బంది పునర్నియామకం

గత పాలనలో నిర్లక్ష్యం కారణంగా తొలగించబడిన కొంతమంది సిబ్బందిని తిరిగి డ్యూటీల్లోకి తీసుకోవడం వెనుక వారికి ప్రయోజనాలున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా దీనిపై స్పష్టత ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది.

### - ప్రజల డిమాండ్

ఇన్ని వివాదాల మధ్య, ఒక రికార్డ్ అసిస్టెంట్‌పై ఎందుకు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నను స్థానికులు లేవనెత్తుతున్నారు. మున్సిపాలిటీ సిబ్బందిని బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్న షాడోపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పరకాల ప్రజలు కోరుతున్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించి వాస్తవాలు బయటపెట్టి, తప్పిదస్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గారెపల్లిలో జోర్దార్ హోమ్లీ పేకాట..!

- ఓ ప్రముఖ వ్యక్తి పెంట్ హౌస్ పై బాజాప్త పేకాట
- లక్షల్లో జరుగుతున్న పేకాట జూదం
- డీఎస్పీ కార్యాలయానికి కూతవేటులోనే తతంగం
- అంతా మామూలేనన్నట్లుగా సాగుతున్న వైనం



అక్షరదర్బార్, కాటారం: కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా హోమ్లీ పేకాట మహమ్మారి రాజ్యమేలుతున్నది. సాంప్రదాయ ఇండ్ల పేరుతో కొందరు ప్రముఖ వ్యక్తులు అసాంఘిక కార్యకలాపానికి పాల్పడుతున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. ఆ చుట్టూ పరిసర ప్రాంతమంతా కుటుంబ నేపథ్యాలు కాగా ఆ కాలనీ లోనే నివసిస్తున్న ఓ వ్యక్తి తన కన్నింగ్ మెంటాలిటీని ప్రదర్శిస్తూ పేకాట స్థావరాన్ని ఏర్పాటుచేసిన తీరు అమోఘమనే చెప్పుకోవచ్చు. ఈ స్థావరాన్ని ఏర్పాటు చేసినందుకు గానూ సదరు వ్యక్తి కేటు పేరుతో సకల సౌకర్యాలు కల్పించి రోజుకి వేలల్లో కమీషన్ తీసుకుంటున్నట్లుగా సమాచారం. ఇదంతా ఎక్కడో జనావాస ప్రపంచానికి దూరం అనుకుంటే మన పొరపాటే దర్జాగా కాటారం పోలీస్ స్టేషన్ కు పక్క వీధిలోనే జరుగుతున్న ఈ తతంగం బాహ్య ప్రపంచాన్ని ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.

### - రోజుకు కేటు రూ. 40 వేల పైమాటే

అధికార పార్టీలో పేరున్న వ్యక్తిగా విరాజిల్లుతున్న సదరు వ్యక్తికీ అధికారులతో ధనాభావ సంబంధం ఈ మధ్యలో ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఐడీ, గుడీ అనే తేడా లేకుండా తనకు కలిసి వచ్చిన ప్రతీ పనుల్లో పెట్టుబడులు పెట్టడం అందులో లాభాలు తీసుకోవడం ఆయన గారి వంతయింది. ఈ క్రమంలో ఏమనుకున్నాడో ఆ ఆదాయం సరిపోవట్లేదని అనుకున్నాడో ఏమో ఏకంగా తన ఇంటినే పేకాట క్లబ్ గా మార్చుకున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ అవుతున్నది. దీంతో స్థానిక డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యం పెంచుకుని సుమారు పది మందితో అన్ అఫీషియల్ పేకాట క్లబ్ ను ఏర్పాటు చేసుకున్నట్లుగా సమాచారం. ఇందులో ఆడే ఓ సభ్యుడు సుమారు రూ.50 వేలు తెస్తుండడా మొత్తంగా ఒకే రోజూ పది లక్షల ఆట నడుస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఒక్కో ఆటకు సదరు కేటుగారు రూ. 2 వేలు తీసుకుంటుండగా ఒక్కరోజు 20 ఆటలు ఆడిపించి సుమారు రూ.40 వేలు తీసుకుంటున్నట్లుగా సమాచారం.

### - వైఫల్యం చెందిన నిఘా యంత్రాంగం..?

గారెపల్లి కేంద్రంగా గత కొన్నాళ్లుగా సాంప్రదాయ ఇండ్ల పేరుతో పేకాట నడుస్తుండగా నిఘా పెట్టాల్సిన వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాలక్షేపం కోసం ఇండ్లల్లో ఆడితే తమకు నచ్చిన రీతిలో బెదిరించే వ్యవస్థ కాస్తా అదే బడా బాబుల ఇండ్లల్లో పేకాట క్లబ్బులా నడిపిస్తున్న తీరుపై మిన్నకుండి పోతున్న వైనం ప్రశ్నార్థకమవుతున్నది. కాగా హోమ్లీ పేకాట తతంగంపై 'అక్షరదర్బార్' సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ మేము అందుబాటులో లేమని, మరోసారి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం అగమ్య గోచర కొసమెరుపు.

## లారీ నడుపుతుండగా ఆగిన గుండె

### - క్యాబిన్లోనే కుప్పకూలి మృతి

అక్షరదర్బార్, వేలేరు: లారీ నడుపుతుండగా గుండెపోటు వచ్చి ఓ లారీ డ్రైవర్ మృతిచెందిన ఘటన మల్లికుదుర్ల వద్ద చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా దామరచర్ల ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ లారీ డ్రైవర్గని చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. గురువారం వేలేరు మండలం పీసర గ్రామంలో సిమెంట్ బస్తాలను అన్‌లోడ్ చేసి తిరిగి లారీ నడుపుకుంటూ వెళ్తుండగా మల్లికుదుర్ల వద్ద ఉన్నట్టుండి డ్రైవర్కు గుండెపోటు వచ్చి మరణించాడు. సమాచారం అందుకున్న వెంటనే వేలేరు ఎస్ఐ సురేష్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శ్రీనివాస్ మృతదేహాన్ని లారీ నుంచి తీయించారు. డ్రైవర్ మృతదేహాన్ని వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## యాద్గిరి నృసింహుడికి రూ.4 కోట్ల ఇల్లు విరాళం

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్‌లోని తిలక్‌నగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు గురువారం సుమారు రూ.4 కోట్ల విలువైన తన ఇంటిని (152 గజాల స్థలంలో నిర్మించిన జీ ప్లస్ 3 బిల్డింగ్) యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విరాళంగా ఇచ్చారు. ఈమేరకు చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో ఆస్తిని దేవుడి పేరుపై రిజిస్టర్ చేశారు. వెంకటేశ్వర్లును ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాలువాతో సత్కరించారు. స్వామివారి ప్రసాదం అందజేశారు.

## ఐక్యతతోనే హక్కులు సాధ్యం

అక్షరదర్బార్, పరకాల: మున్నూరు కాపులు ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవాలని రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నీలం రాత్ కిషోర్ పటేల్ పిలుపునిచ్చారు. గురువారం పరకాలలో జరిగిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జం రమేష్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ పటేల్, ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి పటేల్, వివిధ మండల సంఘ అధ్యక్షులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఉత్తమ అధ్యాపక పురస్కారాలకు

## 8 మంది ఎంపిక

### కేయూ పరిధిలో..

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసింది. ఈ జాబితాలో కేయూ పరిధిలోని ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు చోటు సంపాదించారు. జాబితాలో డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అరుణ(ప్రభుత్వ మహిళల కళాశాల, హనుమకొండ), డాక్టర్ మల్లయ్య (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాల), ఘన్సింగ్ మాళోతు (కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ), శ్రీనివాస్, సునంద (ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల, ఖమ్మం), డాక్టర్ రమేశ్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ), నీరటి ప్రసాద్ (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మస్యూటికల్స్, వరంగల్) ఉన్నారు. వీరు రాష్ట్రప్రభుత్వం శుక్రవారం హైదరాబాద్లో నిర్వహించే టీచర్స్ డే వేడుకలో సీఎం రేవంత్రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915